BHARATH SAMACHAR DIGITAL

29, నవంబర్ 2025, శనివారం భారత్ సమాచార్

క్యాన్సర్ నివారణపై ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: ఆత్మకూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఎన్‌సీడీ-క్యాన్సర్ స్క్రీనింగ్, హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. కాంతారావు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రొమ్ము, సర్వైకల్, పంటి క్యాన్సర్‌లతో పాటు క్షయవ్యాధి, కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే ఉచితంగా ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించడం సాధ్యమని నిపుణుల బృందం వెల్లడించింది. శిక్షణలో భాగంగా వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు, ఆఫీసర్లు సిబ్బందికి మెలకువలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, వార్డ్ సెక్రటరీలు, ఆరోగ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar